రామేతి రామభద్రేతి రామచంద్రేతి వా స్మరన్ ।
నరో న లిప్యతే పాపైర్భుక్తిం ముక్తిం చ విందతి ॥

“రామ” “రామభద్ర” “రామచంద్ర” - ఈ నామాలను స్మరించడం వలన మనిషి పాప విముక్తుడవడమే కాక భోగమోక్షాలను కూడా పొందగలుగుతాడు.

పుట: 8

రామకృష్ణ మఠం
దోమలగూడ, హైదరాబాదు - 29
email : publication@rkmath.org
www.rkmath.org

11036

11036 Sri Rama raksha Stotram ₹ 5/-



# శ్రీ రామ రక్షా స్తోత్రమ్

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. ప్రకాశకుల మనవి | .. | 5 |
| 2. తొలిముద్రణకు ముందుమాట | .. | 8 |
| 3. రెండో కూర్పుకు ముందుమాట | .. | 12 |
| 4. ఆత్మ వికాసం | .. | 13 |
| మొదటి భాగం | .. | 14 |
| రెండో భాగం | .. | 31 |
| 5. ప్రకరణం - 1 | .. | 37 |
| 6. ప్రకరణం - 2 | .. | 44 |
| 7. ప్రకరణం - 3 | .. | 50 |
| 8. ముగింపు మాట | .. | 65 |
| 9. అనుబంధం | .. | 70 |
| 10. మానసిక శక్తుల గురించి స్వామి వివేకానంద | .. | 73 |


## ప్రకాశకుల మనవి

చేస్తున్న ప్రయత్నాలలో విజయం సాధించాలని మనమందరం కోరుకుంటూ ఉంటాం. కొన్నిసార్లయితే, విజయం సాధించడం ఎంతో అత్యవసరమవుతుంది. అయితే, ప్రతి ఒక్కరూ విజయాన్ని అందుకోలేరు. ఇవాళ్టి పోటాపోటీ కాలంలో విజయం సాధించాలంటే, ఆ తాళం కప్పను తెరిచే తాళం చెవి మనకు అవసరం. స్వామి వివేకానంద మనకు ఆ తాళం చెవిని అందిస్తున్నారు. 'జ్ఞానమనే అపారమైన నిధి ఉన్న భాండాగారాన్ని తెరవాలంటే, దానికి తాళం చెవి ఏకాగ్రతా శక్తి ఒక్కటే!' అని స్వామి వివేకానంద పేర్కొన్నారు. 'మనస్సును ఏకాగ్రం చేయడం ద్వారా సమస్తమూ సాధించవచ్చు. చివరకు పర్వతాలను కూడా పరమాణువులుగా పిండి చేయవచ్చు.'

కాబట్టి, చేపట్టిన అంశం మీద దృష్టి నిలపడం, మరోమాటలో చెప్పాలంటే ఏకాగ్రచిత్తాన్ని అలవరచుకోవడమే మన సమస్యలన్నిటికీ పరిష్కారం. మన

Published by
Adhyaksha
Ramakrishna Math
Domalguda, Hyderabad - 29

© Ramakrishna Math, Hyderabad
All rights reserved

IX - 12M - 06 - 2013
ISBN 93-83142-54-5

Printed in India at
R P Printers
Hyderabad.

# ప్రార్థన

ఓం శ్రీ గణేశాయ నమః అస్య శ్రీరామరక్షాస్తోత్ర మంత్రస్య
బుధ కౌశిక ఋషిః
శ్రీ సీతారామచంద్రో దేవతా అనుష్టుప్ ఛందః! సీతాశక్తిః
శ్రీమాన్ హనుమాన్ కీలకం శ్రీరామచంద్ర ప్రీత్యర్థే
రామ రక్షా స్తోత్ర జపే వినియోగః.

ఈ రామరక్షా స్తోత్రానికి ఋషి బుధకౌశికుడు, దేవతలు, సీతారాములు, శక్తి సీత, కీలకం హనుమంతుడు, దీని వినియోగం శ్రీరామచంద్రుని ప్రసన్నత కొరకై ఉన్నది. అందుకే రామరక్షా స్తోత్ర జపంలో దీని వినియోగం ఉంది.

# ధ్యానమ్

ధ్యాయే దాజానుబాహుం ధృతశరధనుషం బద్ధ
పద్మాసనస్థమ్
పీతం వాసోవసానం, నవకమలదళ స్పర్థినేత్రం ప్రసన్నమ్
వామాంకారూఢ సీతా ముఖకమల మిల ల్లోచనం
నీరదాభమ్
నానాలంకార దీప్తం దధత మురుజటామండలం
రామచంద్రమ్.

ధనుర్బాణాలను ధరించినవాడూ, బద్ధ పద్మాసన విరాజమానుడూ, పీతాంబరధారీ, నూతన కమల దళాలతో స్పర్థకలిగివున్న ప్రసన్న నయనుడూ, వామభాగాన విరాజిల్లు సీతాముఖ కమలంతో కలిసి ఉన్నవాడూ, ఆజానుబాహువూ, మేఘశ్యాముడూ, వివిధాలంకార విభూషితుడూ విశాల జటాజూటధారీయైన రామచంద్రుని ధ్యానించాలి.



# శ్రీరామ రక్షా స్తోత్రమ్

చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్
ఏకైక మక్షరం పుంసాం మహాపాతక నాశనమ్ ।

శ్రీరఘునాథుని చరిత్ర శతకోటి పరివ్యాప్తము. దాన్లోని ప్రతి అక్షరం మానవమాత్రుని మహాపాపాలను నశింపచేస్తుంది.

ధ్యాత్వా నీలోత్పల శ్యామం రామం రాజీవలోచనమ్ ।
జానకీ లక్ష్మణోపేతం జటామకుట మండితమ్ ॥
సాఽసితూణ ధనుర్బాణ పాణిం నక్తం చరాంతకమ్ ।
స్వలీలయా జగత్త్రాతు మావిర్భూత మజం విభుమ్ ॥
రామరక్షాం పఠేత్ ప్రాజ్ఞః పాపఘ్నీం సర్వకామదామ్ ।
శిరో మే రాఘవః పాతు ఫాలం దశరథాత్మజః ॥

నీలకమలదళశ్యాముడూ, కమలనయనుడూ, జటామకుట సుశోభితుడూ, ఖడ్గ, తూణీర, ధనుర్బాణధారీ, రాక్షస సంహారకారీ జగత్ రక్షణార్థమే తన లీలచే అవతరించినవాడూ, అజన్ముడూ సర్వ వ్యాపకుడూయైన శ్రీరామ భగవానుని సీతాలక్ష్మణ సమేతంగా స్మరించి,

ప్రాజ్ఞుడు సర్వకామప్రదమై పాపాలను నాశనం చేసేదైన ఈ రామరక్షా స్తోత్రాన్ని పారాయణ చేయాలి. నా శిరస్సును రాఘవుడూ, లలాట భాగాన్ని దశరథాత్మజుడూ రక్షించు గాక!

**కౌసల్యేయో దృశౌపాతు విశ్వామిత్రః ప్రియః శ్రుతీ ।**
**ఘ్రాణం పాతు మఖత్రాతా ముఖం సౌమిత్రి వత్సలః ॥**

కౌసల్యానందనుడు నేత్రాలను రక్షించుగాక! విశ్వామిత్ర ప్రియుడు కర్ణాలను సురక్షితంగా ఉంచుగాక! యజ్ఞరక్షకుడు జ్ఞానేంద్రియాలను, సౌమిత్రి వత్సలుడు ముఖాన్ని రక్షించుగాక!

**జిహ్వాం విద్యా నిధిః పాతు కంఠం భరత వందితః ।**
**స్కంధౌ దివ్యాయుధః పాతు భుజౌ భగ్నేశ కార్ముకః ॥**

నా జిహ్వను విద్యానిధీ, కంఠాన్ని భరతవందితుడూ, స్కంధాలను దివ్యాయుధుడూ, భుజాలను శివధనుర్భంగం చేసిన వాడూ రక్షించుగాక!

**కరౌ సీతాపతిః పాతు హృదయం జామదగ్న్యజిత్ ।**
**మధ్యం పాతు ఖరధ్వంసీ నాభిం జాంబవదాశ్రయః ॥**

చేతులను సీతాపతీ, హృదయాన్ని పరశురామవిజేతా, మధ్య భాగాన్ని ఖర రాక్షసాంతకుడూ, నాభిని జాంబవదాశ్రయుడూ రక్షించు గాక!



**సుగ్రీవేశః కటీ పాతు సక్థినీ హనుమత్ప్రభుః ।**
**ఊరూ రఘూత్తమః పాతు రక్షః కుల వినాశకృత్ ॥**

కటి భాగాన్ని సుగ్రీవుడూ, సక్థినిని (ఊరువును) హనుమత్ప్రభువూ జఘన భాగాలను, రాక్షసకుల వినాశకుడైన రఘుకులశ్రేష్ఠుడూ రక్షించుగాక!

**జానునీ సేతుకృత్పాతు జంఘే దశముఖాంతకః ।**
**పాదౌ విభీషణ శ్రీదః పాతు రామోఽఖిలం వపుః ॥**

జానువులను (మోకాళ్ళను) సేతు నిర్మాతా, జఘనాలను (మణికట్టును) దశముఖాంతకుడూ, చరణాలను విభీషణునికి ఐశ్వర్య ప్రదాతా, సంపూర్ణ శరీరాన్ని శ్రీరాముడూ రక్షించుగాక!

**ఏతాం రామబలోపేతాం రక్షాం యః సుకృతీ పఠేత్ ।**
**స చిరాయుః సుఖీ పుత్రీ విజయీ వినయీ భవేత్ ॥**

ఏ పుణ్యాత్ముడు రామబల సంపన్నమైన ఈ రామరక్షా స్తోత్రాన్ని పఠిస్తాడో ఆతడు దీర్ఘాయువుతో సుఖియై పుత్రవంతుడూ విజయ శీలుడూ వినయ సంపన్నుడూ అవుతాడు.

**పాతాళ భూతల వ్యోమ చారిణ శ్ఛద్మచారిణః ।**
**న ద్రష్టు మపి శక్తాస్తే రక్షితమ్ రామనామభిః ॥**

పృథివ్యాకాశ పాతాళ లోకాలలో ఛద్మవేషంతో పరిభ్రమించే ఏ జీవియైనా సరే రామనామ సురక్షితుడైనట్టి పురుషుని కన్నెత్తి కూడా చూడలేడు.

**రామేతి రామభద్రేతి రామచంద్రేతి వా స్మరన్ ।**
**నరో న లిప్యతే పాపైర్భుక్తిం ముక్తిం చ విందతి ॥**

“రామ” “రామభద్ర” “రామచంద్ర” - ఈ నామాలను స్మరించడం వలన మనిషి పాప విముక్తుడవడమే కాక భోగమోక్షాలను కూడా పొందగలుగుతాడు.

**జగజ్జైత్రైక మంత్రేణ రామనామ్నాఽభిరక్షితమ్ ।**
**యః కంఠే ధారయేత్తస్య కరస్థాః సర్వ సిద్ధయః ॥**

జగత్తును జయింప ఏకమాత్రమంత్రమైన రామనామంచే సురక్షిత మైన ఈ స్తోత్రాన్ని కంఠస్థం చేసే వ్యక్తికి సకల సిద్ధులూ కరతలా మలకాలవుతవి.

**వజ్రపంజర నామేదం యో రామకవచం స్మరేత్ ।**
**అవ్యాహతాజ్ఞః సర్వత్ర లభతే జయమంగళం ॥**

వజ్రపంజర నామకమైన ఈ రామ కవచాన్ని స్మరించే వ్యక్తి ఆజ్ఞలను ఎవ్వరూ ఉల్లంఘించలేరు. అతడికి సర్వేసర్వత్రా జయ మంగళాలు ప్రాప్తిస్తాయి.



**ఆదిష్టవాన్ యథా స్వప్నే రామరక్షా మిమాం హరః ।**
**తథా లిఖితవాన్ ప్రాతః ప్రబుద్ధో బుధకౌశికః ॥**

రాత్రి స్వప్నంలో తనకు ఈ రామరక్షను శంకర భగవానుడు ఆదేశించినట్లుగా ప్రాతఃకాలాన మేలుకొన్న తరువాత బుధకౌశిక మహర్షి దీనిని రచించాడు.

**ఆరామః కల్పవృక్షాణాం విరామః సకలాపదామ్ ।**
**అభిరామస్త్రిలోకానామ్ రామః శ్రీ మాన్సనః ప్రభుః ॥**

కల్పవృక్షాలతో కూడిన ఉద్యానవనం వంటి వాడూ సమస్త ఆపదలను రూపుమాపేవాడూ, ముల్లోకాలలో అత్యంత సుందరుడూ అయిన శ్రీరామచంద్రుడే మా ప్రభువు.

**తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ ।**
**పుండరీక విశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ ॥**
**ఫలమూలాశినౌ దాంతౌ తాపసౌ బ్రహ్మచారిణౌ ।**
**పుత్రౌ దశరథ స్యైతౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ ॥**
**శరణ్యౌ సర్వసత్త్వానాం శ్రేష్ఠౌ సర్వధనుష్మతామ్ ।**
**రక్షఃకుల నిహంతారౌ త్రాయేతాం నో రఘూత్తమౌ ॥**

తరుణవయస్కులు, రూపసంపన్నులు, మహా బలశాలురు, కమల సదృశ విశాల నేత్రాలు కలవారు, నారచీర, కృష్ణమృగ చర్మధారులు, ఫలమూలాలను ఆహారంగా గైకొనేవారు, సంయమచిత్తులు, తపస్వులు, సమస్త జీవులకు శరణిచ్చువారు, ధనుర్ధారులందరిలోను శ్రేష్ఠులు, రాక్షసకుల నాశకులు అయిన రామలక్ష్మణ సోదరు లిద్దరూ మనలను రక్షించుగాక!

**ఆత్తసజ్యధనుషావిషుస్పృశావక్షయాశుగ నిషంగసంగినౌ ।**
**రక్షణాయ మమ రామలక్ష్మణావగ్రతః పథి సదైవ గచ్ఛతామ్ ॥**

నారి సారించిన ధనుస్సులు చేబూనిన వారూ, బాణంపై చేతులను త్రిప్పుచుండువారూ, అక్షయ బాణయుక్త తూణీరధారులూ అయిన రామలక్ష్మణులు నన్ను రక్షించుటకై మార్గంలో సదా నాకు ముందుంటారు గాక!

**సన్నద్ధః కవచీ ఖడ్గీ చాపబాణధరో యువా ।**
**గచ్ఛన్ మనోరథాన్నశ్చ రామః పాతు స లక్ష్మణః ॥**

సర్వకాల సర్వావస్థలలో సన్నద్ధులై ఉండేవారు, కవచధారులై, ఖడ్గపాణులై ధనుర్బాణధారులై యువావస్థలోవుండే శ్రీరామ భగవానుడు లక్ష్మణ సహితుడై ముమ్మందు నడుస్తూ మనలను, మన మనోరథాలను రక్షించుగాక!



**రామో దాశరథిశ్శూరో లక్ష్మణానుచరో బలీ ।**
**కాకుత్స్థః పురుషః పూర్ణః కౌశల్యేయో రఘూత్తమః ॥**
**వేదాంతవేద్యో యజ్ఞేశః పురాణ పురుషోత్తమః ।**
**జానకీవల్లభః శ్రీమానప్రమేయ పరాక్రమః ॥**
**ఇత్యేతాని జపేన్నిత్యం మద్భక్తః శ్రద్ధయాన్వితః ।**
**అశ్వమేధాధికం పుణ్యం సంప్రాప్నోతి న సంశయః ॥**

(భగవత్కథనం ఏమిటంటే) రామ, దాశరథి, శూర, లక్ష్మణానుచర, బలి కుకుత్థ్స పరమపురుష, పూర్ణ కౌసల్యేయ, రఘూత్తమ, వేదాంతవేద్య, యజ్ఞేశ, పురాణ, పురుషోత్తమ జానకీవల్లభ, శ్రీమాన్ అప్రమేయ పరాక్రమ - యీ నామాలను అనునిత్యం భక్తిప్రపత్తులతో జపించే భక్తుడు అశ్వమేథయాగం కన్నా మిన్నయైన అధిక ఫలం పొందుతా డనడంలో సందేహంలేదు.

**రామం దూర్వాదళశ్యామం పద్మాక్షం పీతావాససమ్ ।**
**స్తువంతి నామభిర్దివ్యైర్నతే సంసారిణో నరాః ॥**

దూర్వాదళ సదృశశ్యామవర్ణుడూ, కమలనేత్రుడూ పీతాంబరధారీ యైన శ్రీరామభగవానుని ఈ దివ్య నామాలను కీర్తించే వారు సంసారసాగరంలో మునిగిపోరు.

**రామం లక్ష్మణపూర్వజం రఘువరం సీతాపతిం సుందరమ్**
**కాకుత్థ్సం కరుణార్ణవం గుణనిధిం విప్రప్రియం ధార్మికమ్**

**రాజేంద్ర సత్యసంధం దశరథతనయం శ్యామలమ్**
**శాంతమూర్తిమ్**
**వందే లోకాభిరామం రఘుకులతిలకం రాఘవం**
**రావణారిమ్.**

లక్ష్మణాగ్రజుడూ రఘుకులశ్రేష్ఠుడూ, సీతాపతీ అత్యంత సుందరుడూ, కకుత్థ్స కుల నందనుడూ కరుణాసాగరుడూ గుణనిధానుడూ, బ్రాహ్మణప్రియుడూ రాజరాజేశ్వరుడూ, సత్యప్రతిజ్ఞుడూ దశరథపుత్రుడూ, శ్యాముడూ, శాంతమూర్తీ, సర్వలోకసుందరుడూ రఘుకులతిలకుడూ రాఘవుడూ రావణారీయైన రామభగవానునకు నేను వందనమాచరిస్తున్నాను.

**రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే ।**
**రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః ॥**

రామా, రామభద్రా! రామచంద్రా! విధాతృ స్వరూపా, రఘునాథా! ప్రభూ, సీతాపతీ అయిన నీకు నమస్కారం.

**శ్రీ రామ రామ రఘునందన రామరామ ।**
**శ్రీ రామ రామ భరతాగ్రజ రామరామ ॥**
**శ్రీ రామ రామ రణకర్కశ రామ రామ ।**
**శ్రీ రామ రామ శరణం భవ రామ రామ ॥**

ఓ రఘునందనా, శ్రీరామా! భరతాగ్రజా! భగవంతుడవైన ఓ రామా! ఓ రణకర్కశ ప్రభువైన రామా! నీవు రక్షకుడవుగాక!

**శ్రీ రామచంద్ర చరణౌ మనసా స్మరామి ।**
**శ్రీ రామచంద్ర చరణౌ వచసా గృణామి ॥**
**శ్రీ రామచంద్ర చరణౌ శిరసా నమామి ।**
**శ్రీ రామచంద్ర చరణౌ శరణం ప్రపద్యే ॥**

శ్రీరామచంద్రుని చరణాలను నేను మనసా స్మరిస్తున్నాను. శ్రీరామచంద్రుని చరణాలను వాక్కు ద్వారా నేను శ్లాఘిస్తున్నాను. శ్రీరామచంద్రుని చరణాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. శ్రీరామచంద్రుని చరణాలను నేను శరణు వేడుచున్నాను.

**మాతా రామో మత్పితా రామచంద్రః ।**
**స్వామీ రామో మత్సఖా రామచంద్రః ॥**
**సర్వస్వం మే రామచంద్రో దయాళుః ।**
**ర్నాన్యం జానే నైవ జానే న జానే. ॥**

రాముడు నా తల్లి. రామచంద్రుడు నా తండ్రి. రాముడు నా ప్రభువు. రామచంద్రుడే నా సఖుడు. దయామయుడైన రామచంద్రుడే నా సర్వస్వం. ఆయనను తప్ప నేను మరెవరినీ యెంతమాత్రమూ ఎరుగను.

**దక్షిణే లక్ష్మణో యస్య వామే చ జనకాత్మజా ।**
**పురతో మారుతిర్యస్య తం వందే రఘునందనమ్ ॥**

దక్షిణ భాగంలో లక్ష్మణుడు, వామాంకాన జానకీదేవీ, సమ్ముఖాన ఆంజనేయుడూ విరాజిల్లుచుండగా భాసిల్లే రఘునాథునికి నేను వందన మాచరిస్తున్నాను.

**లోకాభిరామం రణరంగధీరం ।**
**రాజీవనేత్రం రఘువంశనాథమ్ ॥**
**కారుణ్యరూపం కరుణాకరం తం ।**
**శ్రీరామచంద్రం శరణం ప్రపద్యే ॥**

లోకానికి సంతోషాన్ని కలిగించేవాడూ, రణక్రీడలో ధీరుడూ, కమలనయనుడూ, రఘువంశ నాయకుడూ, కరుణామూర్తీ, కరుణా నిధియైన శ్రీరామచంద్రుని నేను శరణు వేడుచున్నాను.

**మనోజవం మారుతతుల్య వేగమ్**
**జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం**
**వాతాత్మజం వానర యూథముఖ్యం**
**శ్రీరామదూతం శరణం ప్రపద్యే ॥**

మనస్సమానగతిలో వాయువేగంతో పరమ జితేంద్రియుడై శ్రీమంతులలో శ్రేష్ఠుడైన పవననందనుడూ, వానరాగ్రగణ్యుడూ యైన శ్రీరామదూతను నేను శరణు వేడుచున్నాను.



**కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్ ।**
**ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలం ॥**
**ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్ ।**
**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥**

ఆపదలను హరించువాడూ, సమస్త సంపదలను ప్రసాదించే వాడూ, లోకాభిరాముడూ యైన రామ భగవానునకు నేను పదేపదే నమస్కరిస్తున్నాను.

**భర్జనం భవబీజానా మర్జనం సుఖసంపదామ్ ।**
**తర్జనం యమదూతానాం రామరామేతి గర్జనమ్ ॥**

"రామ, రామ" అని ఘోషించడం సంపూర్ణ సంసార బీజాలను వేయించి వేసేదీ, సమస్త సుఖసంపత్తులను ప్రాప్తింప చేసేదీ, యమ దూతలను భయభీతుల నొనర్చునదియై ఉన్నది.

**రామో రాజమణిస్సదా విజయతే రామం రమేశం భజే**
**రామేణాఽభిహతా నిశాచర చమూ రామాయ తస్మై నమః ॥**
**రామాన్నాఽస్తి పరాయణం పరతరం రామస్య దాసోఽస్మ్యహం**
**రామే చిత్తలయ స్సదా భవతుమే భో రామ మాముద్ధర ॥**

రాజశ్రేష్ఠుడైన శ్రీరామచంద్రుడు సదా విజయశీలుడు. లక్ష్మీపతియైన రామ భగవానుని నేను భజిస్తాను. రాక్షస సైన్య సర్వస్వాన్ని ధ్వంసం చేసిన శ్రీరామచంద్రునకు నేను ప్రణమిల్లుచున్నాను. రామునికన్నా ఘనమై అన్యమైన ఆశ్రయం మరొకటి లేదు. నేను అట్టి రాముని దాసానుదాసుణ్ణి. నా చిత్తం సదా రామునిలోనే లీనమై ఉంటుంది గాక! ఓ రామా! నన్నుద్ధరించు.

**శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ।**
**సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ॥**

[ శ్రీ శంకరుడు పార్వతీదేవితో ఇలా అంటున్నాడు] ఓ సుముఖీ! రామనామం విష్ణుసహస్రనామ తుల్యమైనది. నేను సర్వదా రామ, రామ, రామ అని యీ ప్రకారంగా మనోహరమైన రామనామంలోనే లయమై ఉంటాను.

*[ఇతి శ్రీ బుధకౌశికముని విరచితం]*



Bhakti Music/Pravachanams:mp3/videos
Email: ysreddy94hyd@gmail.com
www.youtube.com/ysreddy94hyd
www.scribd.com/ysreddy94hyd
http://telugudevotionalswaranjali.blogspot. com

**మేము చేస్తున్న భక్తి ప్రచారం ఈ web sights ద్వారా చేస్తున్నాము**

**www.telugudevotionalswaranjali.blogspot.in**
**www.gitamakarandam.blogspot.in**
**www.sundaravignanagrandalayam.blogspot.in**
**www.hindudevotionalswaranjali.blogspot.in**

**OUR VIDEO CHANNELS:**

**www.youtube.com/user/hindudevotional0**
**www.youtube.com/user/Shruthimandiramu**
**www.youtube.com/user/devotionalswaranjali**

**PDF BOOKS CHANNEL:**

**www.scribd.com/ysreddy94hyd**